క్లుప్తంగా

'ఎస్సీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం'



నర్మెట: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గకరణను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియామకాలను చేపట్టక మాదిగలకు అన్యాయం చేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపెల్లి అంబేడ్కర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో చేపట్టే నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. చుంచు రాజు, గువ్వల రవి, భాస్కర్, కంతి చరణ్, బిచ్చల వంశీ, కృష్ణమూర్తి, రవీందర్, చిందు పాల్గొన్నారు.

వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేపట్టాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలను చేపట్టాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ మాదిగ కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కుమారస్వామి, నర్సింగారావు, నల్ల అంజయ్య, అనిల్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణకు వెళ్లిన భక్తులు



జనగామ: యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి స్వాతీ నక్షత్రం పురస్కరించుకుని శనివారం పుణ్యక్షేత్రంలో జరిగిన గిరిప్రదక్షిణకు జనగామ నుంచి వందలాది మంది భక్తులు తరలి వెళ్లారు. గుట్టచుట్టూ ప్రదక్షిణ చేసి, మెట్ల మార్గం గుండా కొండపైకి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. బండ వేణు, నేతి ఉపేందర్, ఆలేటి సిద్ధిరాములు, చింతకింద మల్లేశం, చిలుక శ్రీనివాస్, దొంతుల చంద్రమౌళి, అజయ్, పెండెం జ్ఞానేశ్వర్, నరేందర్, వేణు, దొంతుల ప్రవీణ్, మధు, పాండు తదితరులు ఉన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన వేల్పుగొండ లక్ష్మీనర్సింహస్వామి గుట్ట చుట్టూ భక్తులు, గ్రామస్తులు శనివారం గిరి ప్రదక్షిణ చేపట్టారు. ప్రదక్షిణలో భాగంగా పాతూరిలోని బండపై వెలసిన హనుమాన్ విగ్రహం వద్ద, కొండ దిగువన ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సిహెచ్ కృష్ణమూర్తి, జ్యోతి యాకయ్య, పల్లా సుధాకర్, శ్రవణ్‌కుమార్, సంగ నర్సయ్య, డాక్టర్ పానుగంటి సోమయ్య, రమేష్, సోమన్న, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యుడి మృతి



ఎండీ. గౌస్ మొహియుద్దీన్ (ఫైల్)

జనగామ రూరల్: రెడ్ క్రాస్ సొసైటీ జనగామ యాజమాన్య కమిటీ సభ్యుడు, పట్టణంలోని చైతన్య కళాశాల అధినేత, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ సభ్యుడు, పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ మహ్మద్ గౌస్ మొహియుద్దీన్(72) శనివారం మృతి చెందారు. కొద్ది రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. జనగామ బాలాజీనగర్‌లోని స్వగృహానికి మృతదేహాన్ని తీసుకురాగా బంధు మిత్రులు, స్నేహితులు సందర్శించి నివాళులర్పించారు. మొహియొద్దీన్ పట్టణంలో రెండు దశాబ్దాల క్రితం చైతన్య జూనియర్ కళాశాల స్థాపించి విద్యారంగంలో సేవ చేశారు. భార్య ఖమరున్నీస, కుమారులు మహ్మద్ గయాస్, ఆవేస్, సజ్జాద్, కుమార్తెలు ఫరహత్, డా. మున్నవర్ ఉన్నారు. నివాళులర్పించిన వారిలో లయన్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్లు డా. చంద్రశేఖర్ ఆర్య, ఎస్. సుధాకర్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు కన్న పరశురాములు, కొత్తపల్లి జాన్ బన్నీ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి, జిల్లా చైర్మన్లు పి. హరికిషన్ రెడ్డి, ఆర్.రమణారెడ్డి, రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వై. సుధాకర్, విద్యాసంస్థల నాయకులతోపాటు తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

చిల్పూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి శనివారం మృతి చెందాడు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన జక్కుల కొంరయ్య(52) గత నెల 13వ తేదీన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా చిన్నపెండ్యాల -తరిగొప్పుల రోడ్డులోని తాటికాయ క్రాస్ వద్ద చిన్నపెండ్యాల నుంచి చిల్పూరుకు వెళ్తున్న కారు వేగంగా వచ్చి బలంగా ఢీకొనడంతో కొంరయ్య ఎగిరి పడడంతో తలకు తీవ్రంగా గాయమయ్యింది. వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

- దెబ్బ తింటున్న గోడలు, ఫ్లోరింగ్
- వినియోగం తేవాలంటున్న ప్రజలు



చిల్పూరులో నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్డు

చిల్పూరు: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం పల్లెప్రగతి పేరుతో రూ.లక్షలు వెచ్చించి గ్రామగ్రామాన నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. దీంతో గోడలు దెబ్బతినడంతో పాటు ఫ్లోరింగ్ ఎక్కడికక్కడ లేచిపోతోంది. ఒకప్పుడు ఇళ్లలోని చెత్తను వార్డుల్లో ఏర్పాటు చేసిన కుండీల్లో వేసేవారు. ఒక్కోసారి చెత్తను పంచాయతీ సిబ్బంది తీయడం ఆలస్యమయితే దుర్గంధం వ్యాపించేది. దీంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇళ్లలోంచి చెత్తను సేకరించేందుకు కొత్త విధానాన్ని చేపట్టింది. ఈజీఎస్ నిధులతో గ్రామానికి దూరంగా రూ. 3లక్షలతో ప్రతీ గ్రామంలో చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఒక రేకుల షెడ్డు, రెండు తొట్లు, సిబ్బంది కోసం మరుగుదొడ్ల వసతులతో సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించారు. చెత్త సేకరణకు ప్రతీ ఇంటికి రెండు చెత్తబుట్టలు పంపిణీ చేశారు. అందులో ఒకటి తడిచెత్తకు మరొకటి పొడిచెత్తకు వాడాలని సూచించారు. ప్రతీ రోజు చెత్త ట్రాక్టర్ ఇంటి ముందుకు వచ్చి తడి, పొడిచెత్తను వేర్వేరుగా తీసుకుని సెగ్రిగేషన్ షెడ్లుకు తీసుకొచ్చి వేరు చేసి ఎరువులు తయారు చేసేవారు. ఇలా చాలా గ్రామ పంచాయతీల్లో చెత్త ద్వారా తయారు చేసిన సేంద్రియ ఎరువులను విక్రయించి పంచాయతీ నిధుల్లో జమచేసిన దాఖలాలు ఉన్నాయి. ప్రస్తుతం వాటిని వినియోగించకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి దీంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగామారాయి. కొన్ని చోట్ల వాటర్ ట్యాంకులు, తలుపులు ఎత్తుకెళ్లారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి



గత ప్రభుత్వం ఇళ్ల నుంచి సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ కోసం లక్షలు వెచ్చించి సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించింది. ప్రస్తుతం అవి వృథాగా ఉంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛతా హీ కార్యక్రమాల్లో విటిని వినియోగంలోకి తేవాలి.

- కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, రైతు, మల్కాపూర్

సేంద్రియ ఎరువులు తయారీ చేయించా..



తమ గ్రామంలో నిర్మించిన సెగ్రిగేషన్‌షెడ్డులో చెత్తను నిల్వ చేయించా. పంచాయతీ సిబ్బందితో సేంద్రియ ఎరువులు తయారు చేయించి జిల్లాలో జీపీని మొదటి స్థానంలో నిలిపాం. ప్రస్తుతం చెత్తను నిల్వ చేయడం లేదు. అధికారులు స్పందించాలి.

రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్, చిల్పూరు

వినియోగంలోకి తెచ్చేందుకు కృషి..



ఇళ్లలో నుంచి చెత్తను సేకరిస్తున్నారే తప్ప సెగ్రిగేషన్ షెడ్లకు తరలించి సెంద్రియ ఎరువుల తయారీని ఎవరు పట్టించుకోవడంలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి షెడ్లను వినియోగంలోకి తెచ్చేలా కృషిచేస్తా.

- బర్మావత్ శంకర్‌నాయక్, ఎంపీడీఓ

సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి



దేవరుప్పుల: వేడుకల్లో జితేందర్‌రెడ్డి తదితరులు



జనగామ రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

దేవరుప్పుల: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలు ఆచరించేలా ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని డీఐఈఓ జితేందర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాల్లో అయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె భాస్కర్, ఎస్ఎస్ఎస్ పీఓ అరుణాకర్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

జనగామ రూరల్: ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి విద్యార్థులు, అధ్యాపకులు ఆడిపాడారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయం ఆవరణలో భారతి మండల సమాఖ్య (వీఓఏలు) సభ్యులు కేపీ ఏపీఎం ఈద రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు.

కమిటీ ఎన్నిక

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి తూఫాన్ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునారు.గౌరవ అధ్యక్షుడి వంగ అశోక్, అధ్యక్షుడిగా దుగ్యాల సుమన్ రావు, ఉపాధ్యాక్షుడిగా అంబటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వీరమానేని యాకాంతరావు, సహాయ కార్యదర్శిగా బి.సోమ్లా నాయక్, కోశాధికారిగా కమ్మగాని శోభన్‌బాబు, సలహా సంఘం సభ్యులుగా బత్తుల సాంబరాజు, గాదె సోమిరెడ్డి, బాలగాని వెంకటేష్,పూజారి వెంకటేష్ ఎన్నికయ్యారు.

ఉద్యోగ మేళా ప్రతిభ సదస్సుకు తరలిన గిరిజన యువత

దేవరుప్పుల: గ్లోబల్ గోర్ జాత్ బంజరా సౌజన్యంతో హైదరాబాద్ మెట్టుగూడ రైల్వే ఫంక్షన్‌హాల్‌లో బంజర నెట్‌వర్కింగ్ ప్రతినిధి, కేరళ మాజీ ఐజీ డాక్టర్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యోగ మేళా ప్రతిభ సదస్సుకు గిరిజన యువత తరలివెళ్లారు. ఈ విషయమై ఎస్ఎస్‌యూవి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాటోత్ తరుణ్‌నాయక్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఏ విభాగాల్లో ఉద్యోగం పొందాలన్నా కనీస పరిజ్ఞానం ఆవశ్యకత ముడిపడి ఉందన్నారు. మారుమూల గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశ మార్గాలు కల్పించే దిశలో గ్లోబల్ గోర్ జాత్ బంజరా బాసటగా నిలువడంపై హర్షం వ్యక్తం చేశారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద ఉత్సవ కమిటీల సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు శనివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమించారు. పలు మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ఎల్లమ్మగుడి వద్ద..



బచ్చన్నపేట: పూజ చేస్తున్న భక్తులు



అన్నపూర్ణాదేవిగా..



దేవరుప్పుల: కడవెండిలో..

భక్తిశ్రద్ధలతో గోపూజ



రఘునాథపల్లి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో గోపూజ చేశారు. ఆలయ అర్చకులు సతీష్ వేద మంత్రాల నడుమ ఘనంగా గోపూజ నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో భజన మండలి ఆధ్వర్యంలో భజనలు చేశారు.

సంక్షిప్త సమాచారం

విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: తెలంగాణ ప్రజాఫ్రంట్ 15వ అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి సంతోష్ కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో వారు మాట్లాడారు. తెలంగాణ వనరుల సంరక్షణే లక్ష్యంగా ప్రజాగాయకుడు గద్దర్ నేతృత్వంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజాఫ్రంట్ 15వ అవిర్భావ దినోత్సవాన్ని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు తరలిరావాలని వారు కోరారు. నాయకులు ఇల్లందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

జఫర్‌గఢ్: వీధి కుక్కలకు సోకిన వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ కోరారు. ఈ మేరకు ఉప్పుగల్లు పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీధి కుక్కలకు వ్యాక్సిన్ వేసి వ్యాధుల బారి నుంచి వాటిని రక్షించాలని కోరారు.

పరామర్శ



పాలకుర్తి టౌన్: మూడు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డిని శనివారం సీఎం ముఖ్యసలహాదారు వేం నరేందర్‌రెడ్డి పరామర్శించారు. ఝాన్సీరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

వడిచర్లలో..

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లలో ఇటీవల మరణించిన గండి పోషయ్య, రాసాల వెంకటేశ్‌తో పాటు నేలపోగులలో గుగ్గిళ్ల చిన్నసోమయ్య కుటుంబాలను శనివారం మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్‌తో కలిసి పరామర్శించారు. అదేవిధంగా పలువురి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు ఉన్నారు.

తానేదార్‌పల్లి..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆకుల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందాడు. కాగా, పార్టీ రాష్ట్ర నాయకుడు సింగపురం ఇమ్మానియల్‌రాజ్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఎస్.దయాకర్, కె.మహేందర్, లింగారెడ్డి, రమేష్, ఉప్పలయ్య, తిరుపతి, ఎల్లయ్య, షాఫిర్, శ్రీనివాస్ జీన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

ఘన్‌పూర్ 6వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కేశోజు సత్తమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇల్లందుల రాజనారాయణ 50 కిలోల బియ్యం అందజేశారు. సత్తమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. చంద్రమోహన్, మోహన్‌బాబు, చంద్రమౌళి, రాజు ఉన్నారు.

నివాళి

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన పేర్నె లింగయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గొర్రెల, మేకల పెంపకం దారుల మండల కమిటీ ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కావటి యాదగిరి, మండల అధ్యక్షుడు గుండ వెంకటయ్య, సంఘం నాయకులు కొలుపుల రవి, జంపయ్య, యాకన్న, ఐలయ్య, శ్రీను, వీరస్వామి, మల్లేశం, అనిల్, శంకర్, పరమేష్, రాములు ఉన్నారు.

ఉప్పుగల్లులో..

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన కస్తూరి రవి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కొరుకోప్పుల నాగేష్‌గౌడ్, పులి రాజ్‌గౌడ్, గడ్డం రాజు, బుర్ర తిరుపతి, గాదెపాక చిరంజీవి, నేరెళ్ల రాజు తదితరులు ఉన్నారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని మొక్కులు

దేవరుప్పుల/పాలకుర్తిటౌన్: ప్రమాదానికి గురైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని దేవరుప్పుల మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి, కడవెండి పాటిమీద హనుమాన్, జీడికల్, విస్నూరు రమా సత్యనారాయణస్వామి ఆలయాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాల్లో నాయకులు ధర్మారెడ్డి, పాండు కృష్ణ, ఉప్పల సురేష్‌బాబు,పురుషోత్తం కృష్ణ, బాలగాని యాకయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

డీజేలపై నిషేధం ఎత్తివేయాలని వినతి

పాలకుర్తి టౌన్: డీజేల నిషేదరం ఎత్తివేయాలని, డీజే సౌండ్స్ వృత్తిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుటున్న తమకు నాయ్యం చేయాలని ఆ సంఘం పాలకుర్తి, దేవరుప్పల, కొడకండ్ల బాధ్యులు కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

తాటి చెట్టుపై పడిన పిడుగు

బచ్చన్నపేట: వ్యవసాయ బావి వద్ద తాటి చెట్టుపై పిడుగు పడింది. ఈ ఘటన మండలంలోని నారాయణపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మధ్యాహ్నం కురిసిన వర్షానికి నారాయణపురం గ్రామంలో రైతు కాళ్ల నర్సింహులు వ్యవసాయ బావి వద్ద తాడి చెట్టుపై పిడుగు పడి పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. ఈదురు గాలులతో కురిసిన వర్షానికి రైతుల వరి నేలకు ఒరిగాయి.

దుర్గామాత విగ్రహ మండపాల తనిఖీ

పాలకుర్తి టౌన్: మడలంలో శ్రీదేవి శరన్నవరాతి ఉత్సవాల్లో భాగంగా దర్దేపల్లిలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహ మండపాన్ని డీసీసీ రాజా మహేంద్ర నాయక్ శనివారం అర్ధరాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను పలు సూచనలు చేశారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ డీఎస్ వెంకన్న



రఘునాథపల్లి: మాట్లాడుతున్న తహసీల్దార్ మోహ్సిన్‌ముజ్తబ

స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు స్థానిక ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో శనివారం కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నవంబర్ 6 చివరి తేదీయని, అర్హులైన ఉపాధ్యాయులు ఫారం 19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులై ఉండాలని, 2024 నవంబర్ వరకు మూడేళ్ల సర్వీసు ఉన్న వారు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు నవంబర్ 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లోగాని, ఆఫ్‌లైన్‌లోగాని దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రవీందర్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: మండలంలోని అన్ని గ్రామాల టీచర్ల ఎమ్మెల్సీ ఓట్ల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నాగేశ్వరాచారి తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం , నల్గొండ టీచర్ల ఎమ్మెల్సీ కోసం ఉపాధ్యాయులు తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. వచ్చే నెల 6న ప్రారంభమై 23వరకు దరఖాస్తులను స్వీరిస్తారని అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్ , ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాయాలలో ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా అర్హులు పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎండీ మోహ్సిన్‌ముజ్తబ అన్నారు. తహసీల్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు సెంటర్లకు రిసీవింగ్ అధికారిగా సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌ను నియమించనట్లు తహసీల్దార్ తెలిపారు. నాయబ్ తహసీల్దార్ శంకర్, ఎంఆర్ఐ శరత్‌చంద్ర, ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నమోదు కేంద్రం ప్రారంభం

దేవరుప్పుల: మండల రెవెన్యూ కార్యాలయంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ హస్సేన్ తెలిపారు. నేటి నుంచి 6వ తేదీ వరకూ రెవెన్యూ కార్యాలయంతోపాటు ఎంపీడీఓ, ఎంఆర్‌సీలో ఫారమ్-19 అందుబాటులో ఉంటాయని, దరఖాస్తులను జూనియర్ అసిస్టెంటు అంబాల శ్రీధర్‌కు అందజేయాలని సూచించారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, విద్యా వరుల అభివృద్ధి కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పటు చేశారు. ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

'వందశాతం రుణమాఫీ నెరవేరుస్తుంది'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం వంద శాతం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై రుణమాఫీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ నిరసనలకు దిగడం సరికాదన్నారు. వారు సరైన సూచనలు అందిస్తే పాటిస్తామని, కావాలని విమర్శలు చేస్తుంటే సమాధానం చెప్పక తప్పదన్నారు. నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, హమ్యా నాయక్, సంతోష్, రవీందర్‌రెడ్డి, ముద్దసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చండీయాగం



యాగంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కాంపు కార్యాలయ పున:ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి దంపతులు చండీ యాగం నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని యాగం నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వృద్ధురాలిని ఢీకొట్టిన అడిషనల్ కలెక్టర్ కారు





ప్రమాదానికి కారణమైన కారు, గాయపడిన సరోజన

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిని దాటుతున్న వృద్ధురాలిని సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన గంగారపు సరోజన వ్యక్తిగత పనులపై జనగామలో ఉండే కుమారుడి వద్దకు వెళ్లి వస్తుంది. ఈ క్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో బస్సు దిగి ఇప్పగూడెం వెళ్లేందుకు బస్టాండ్‌వైపు రోడ్డు దాటుతుంది. కాగా, అదే సమయంలో జనగామ నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ వీఎస్ లత వాహనం వృద్ధురాలిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అడిషనల్ కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్నారు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ హరికృష్ణ, పైలట్ రాజన్న సకాలంలో స్పందించి ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా, అడిషనల్ కలెక్టర్ వీఎస్ లత ఎంజీఎం ఆస్పత్రి వద్దకు వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం వృద్ధురాలి పరిస్థితి నిలకడగానే ఉంది.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి



రఘునాథపల్లి: జెండావిష్కరణలో నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం సీపీఎం గ్రామశాఖ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతుందని, తద్వారా సామాన్య, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, మండల కార్యదర్శి మునిగెల రమేష్, కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, పిట్టల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో శనివారం నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని నాయకులతో కలిసి సీపీఎం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ కార్యదర్శిగా సర్జన మల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో పండుగ ఆంజనేయులు, శివార్ల ఆంజనేయులు, గ్యార నర్సింగరావు, సర్జన రమ, గ్యార శారద, పర్రె స్వరూప, మల్కపురం ఉమారాణి, గ్యార లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.